www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 8 పేజీలు

తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

కోనసీమను కలహాల సీమగా మార్చారు

- టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్
- పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో పర్యటన

ప్రజాశక్తి- అమలాపురం, అంబాజీపేట

తాము అధికారంలోకి వస్తే కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం పి.గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కలిసి ఆయన రోడ్‌షో, బహిరంగ సభలో పాల్గొన్నారు. అంబాజీపేట, అమలాపురం గడియారస్తంభం సెంటర్లలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. తొలుత ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. తొలుత నారా చంద్రబాబు మాట్లాడారు. జ్యోతిరావు పూలే, మహాత్మా గాంధీ, బాబు జగ్జీవన్‌రామ్ సాక్షిగా బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేలా పరిపాలన చేస్తామన్నారు. సామాన్య ప్రజల్లో భరోసా కల్పించడం పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రధాన లక్ష్యం అన్నారు. ఒక్క అవకాశం అంటూ ప్రజలను నమ్మించి అధికారంలోకొచ్చిన జగన్మోహన్ రెడ్డి నేడు ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోనసీమ ప్రాంతాన్ని బాలయోగి అభివద్ధి పథంలో నిలిపారన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అదే తరహాలో బాలయోగి తనయుడు హరీష్‌మాథూర్‌కు ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. బిసిలకు 50 ఏళ్లకే పింఛను ఇస్తామన్నారు. సబ్ ప్లాన్ నిధుల ద్వారా రూ.1.50లక్షలు ఆర్థిక చేయూతను ఇస్తామన్నారు. బిసిలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం తెస్తామన్నారు. కోనసీమలో కులాలు మతాలు మధ్య చిచ్చు పెట్టారని మంచినీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇచ్చే కోనసీమ ప్రజలను కేసులు పెట్టి జైల్లో మగ్గేలా చేశారని విమర్శించారు. పక్కనే గోదావరి ఉన్నా ఇసుక దొరకని

ఎంపీ, అసెంబ్లీ అభ్యర్థులతో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్

పరిస్థితి ఏర్పడిందన్నారు. 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టారన్నారు. కల్తీ మద్యంతో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడారనానరు. ప్రభుత్వ ఉద్యోగానికి భద్రత లేకుండా పోయిందన్నారు. వేతనాలు ఇవ్వకుండా జగన్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ కోనసీమ ప్రాంతంలో గోదావరి నది కోతకు గురవుతుందన్నారు. దీని వల్ల విలువైన కొబ్బరి తోటలు గోదావరిలో కలిసిపోతున్నాయన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మిస్తే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. అప్పనపల్లి, కె.ఏనుగుపల్లి, ముక్తేశ్వరంలో కాజ్‌వేలు నిర్మించడం ద్వారా వరదల సమయంలో బాహ్య ప్రపంచానికి లంక గ్రామాలకు సంబంధాలు తెగిపోకుండా ఉంటాయన్నారు. కోనసీమలో కొబ్బరి పంట పుష్కలంగా ఉన్నా కొబ్బరి రైతులు దయనీయ స్థితిలో ఉన్నారన్నారు. కొబ్బరి రైతులకు పూర్వ వైభవం తెస్తామని కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని ఆయన తెలిపారు. వరి 2లో..

ఇవిఎం గొడౌన్ పరిశీలన

రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు సుడిగాలి పర్యటన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, రాజానగరం

ఎఫ్‌సిఐలో ఏర్పాటు చేసిన ఇవిఎంల గొడౌన్‌ను రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్ మోహన్‌మిశ్రా గురువారం తనిఖీ చేశారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి పి.జగదీష్, రాజకీయా పార్టీల ప్రతినిధులు, తదితరులతో కలిసి గొడౌన్‌ను పరిశీలించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోకి ఇవిఎంలు, వివిప్యాట్స్, కంట్రోల్ యూనిట్స్‌ను ఇక్కడ భద్రపరిచామని ఏప్రిల్ 12, 13 తేదీల్లో ర్యాండమైజేషన్ కోసం అవసరమైన ఏర్పాట్లు చేశామన్నారు. తీసుకున్న భద్రతా పరమైన అంశాలను వివరించారు. గోడౌన్ నుంచి ఆయా నియోజక వర్గాలకు చెందిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించే విధానం, తదితర అంశాలు, గొడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును మిశ్రా పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడారు. సందర్శలకుల రిజిస్టర్‌లో సంతకం చేశారు. రాజమహేంద్రవరానికి చేరుకున్న మిశ్రాకు కలెక్టర్ మాధవీలత, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి తదితరులు స్వాగతం పలికారు.

వాహనాలపై ప్రత్యేక నిఘా

జాతీయ రహదారిపై తరుచుగా తిరుగుతున్న వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్‌మోహన్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా రాజానగరం మండలం తూర్పుగోనగూడెం చెక్ పోస్ట్‌ను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిర్డులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ కలెక్టరేట్‌లో ప్రత్యేక జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా చెక్ పోస్ట్‌ల్లో వాహనాల రాకపోకలు వివరాలు, తనిఖీలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చన్నారు. ఎక్సైజ్, పోలీస్, అటవీ శాఖ, రెవెన్యూ తదితర శాఖల అధికారులు చెక్ పోస్ట్‌ల్లో వాహనాల రిజిస్టర్లను పరిశీలిస్తున్నారన్నారు.

పేజీ 8 ▲ అంబేద్కర్ అందరివాడు

పేజీ 8 ▲ తనిఖీల్లో రాగి వస్తువులు, చీరలు పట్టివేత

కార్టూ'నిజం'



పిండి వంటలు ఎక్కువ చేయల్లేక్కాదుపిన్నీ..
ఎక్కడ జిఎస్‌టి... వేస్తారో అని..!!!

సంఘాల గుర్తింపును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తపాలా శాఖ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, తపాల ఉద్యోగుల సమస్యలపై పోరాటాలు చేస్తున్న జాతీయ తపాలా ఉద్యోగుల సమాఖ్య (ఎన్ఎఫ్‌పిఇ), అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం (ఎఐపిఇయుపి 3) గుర్తింపును వెంటనే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ఎన్ఎఫ్‌పిఇ సర్కిల్ సెక్రటరీ జి.శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. రాజమండ్రి తపాల డివిజన్ అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశం నగరంలోనిప్రధాన తపాలా కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎన్ఎఫ్‌పిఇ సర్కిల్ సెక్రటరీ జి.శ్రీధర్‌బాబు, ప్రెసిడెంట్ శంకర్‌నాయుడు హాజరయ్యారు. రాజమండ్రి తపాలా పరధిలో ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శ్రీధర్ బాబుకి రాజమండ్రి డివిజన్ పరిధిలో గల సమస్యలను వివరించి వారికి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌బాబు

సమస్యలపై వినతిపత్రం అందించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పనిని చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. యూనియన్ గొప్పతనం, సీనియర్ నాయకుల పోరాట పటిమను గుర్తు చేశారు. సమస్యలపై ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఎన్ఎఫ్‌పిఇ యూనియన్ గుర్తింపు రద్దు గురించి ఆయన వ ా ట్ల ా డ ు త ూ ా యూనియన్ నాయకులు జాతీయ స్థాయిలో దీని గురించి చాలా కృషి చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయుడు మట్లాడుతూ బాబుతారపద ముఖర్జీ స్ఫూర్తితో సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుజి.ప్రకాష్, వి.కృష్ణమోహన్, జివి.రమణమూర్తి, ఐ.శ్రీనివాస్, జెవి.సతీష్, ఆర్.పుష్కరం పాల్గొన్నారు.

తలుపులు తెరిపిస్తున్న పోలీసులు

వాలంటీర్లను బంధించిన జనసేన నాయకులు

అభ్యర్థి పంతం నానాజీపై క్రిమినల్ కేసు

కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేటలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న వాలంటీర్లను జనసేన నాయకులు గదిలో బంధించారు. దీనపై కాకినాడ రూరల్ నియోజకవర్గం జనసేన అభ్యర్థి పంతం నానాజీపై క్రిమినల్ కేసు నమోదు కేశారు.

వార్త 8లో

దొండపూడిలో మంత్రి వనిత ప్రచారం

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని సాగిపాడు, దొండపూడి, నరసన్నపాలెం, గంగోలు, రాజంపాలెం గ్రామాల్లో హోం మంత్రి తానేటి వనిత గురువారం ప్రచారం నిర్వహించారు. ఆమెకు పూలమాలలు, శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతూ ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలంటే వైసిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోకవరంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో స్థానిక వైసిపి నాయకులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గోకవరంలో మురళి నగర్ లో ఇంటింటికి తిరుగుతూ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి, సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, నరాలశెట్టి నరసయ్య, అక్షింతల రాజా, వీర్ల వెంకటేశ్వర్లు, కర్రి సూరారెడ్డి, కొల్లాపు. అర్జున్ రావు, ఎస్.కె.అలీషా పాల్గొన్నారు.

జయహో బిసిలో పాల్గొన్న ముప్పిడి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చంద్రవరంలో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తమ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

తంటికొండలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటికొండలో గురువారం జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి జ్యోతుల నెహ్రూతోనే సాధ్యమన్నారు. అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో జ్యోతుల నవీన్ కుమార్ మేనిఫెస్టోను ప్రజలకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా జనసేన ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - సీతానగరం రూరల్

రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి బత్తుల బలరామకృష్ణ ఎన్నికల ప్రచారంలో జోరును పెంచారు. 'నాసేన నా వంతు' ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బొబ్బిల్లంక గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బలరామకృష్ణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో సాగిపాడులో పివివిఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపిలో చేరారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న చర్చి వీధిలో 12 కుటుంబాలు వైసిపిలో చేరాయి. వారికి మంత్రి వనిత కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కోటిచుక్కల నరేష్, బుర్రి శ్రీనివాస్, దూళి వేములయ్య, కర్తవ రాంబాబు, కుళ్ళిపోయిన నాగేశ్వరరావు, దూళి సుబ్రహ్మణ్యం, సంసాని రాంబాబు తదితరులు వైసిపిలో చేరారు.

నడుపల్లిలో బిఎస్‌పి ప్రచారం

ప్రజాశక్తి - పెరవలి

నడుపల్లి, నడుపల్లి కోట గ్రామాల్లో బిఎస్‌పి అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన్ గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రసేన మాట్లాడుతూ వైసిపి, టిడిపి, జనసేన, బిజెపిలు ఆచరణ సాధ్యం కాని హామీలిస్తూ ఓటర్లను మోసం చేస్తున్నాయన్నారు. ఓట్లు కోసం కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు. ఓటర్లు గమనించి ఓటు వేయాలన్నారు. ఆయన వెంట నల్లి రమేష్, కప్పల ఇజ్రాయిల్, బత్తిన ఆశీర్వాదం, జి.ధనరాజు, చిన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైసిపిలో వైశ్యులకు గుర్తింపు: శివరాముడు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి హయాంలోనే ఆర్యవైశ్యులకు గుర్తింపు దక్కిందని ఏపిఐఐసి మాజీ చైర్మన్ శ్రీఘాగోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం వర్ బే హోటల్ ఆహ్వానం ఫంక్షన్ హాల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, శివరామసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా శివరామసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వైసిపి హయంలో ఆర్యవైశ్యులను ఎంఎల్‌ఎలుగా, మంత్రిగా నిలబెట్టారన్నారు. ముగ్గురికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చారన్నారు. ఈ ఘనత జగన్‌కే దక్కిందన్నారు. రూరల్ నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా బరిలో నిలిచిన చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను గెలిపించుకోవాలన్నారు. మంత్రి వేణు మాట్లాడుతూ తనను ఎన్నికల్లో గెలిపిస్తే ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గిరిజాల బాబు, వారణాసి గుప్త పాల్గొన్నారు.

ఓట్ల కోసం టిడిపి 'అభివృద్ధి' పల్లవి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఓట్ల కోసమే టిడిపి నాయకులు 'అభివృద్ధి' పల్లవిని అందుకున్నారని వైసిపి నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, రాష్ట్ర శెట్టిబలిజ, గౌడ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్ అన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నగరంలో బుధవారం నిర్వహించిన 'మేమంతా సిద్ధం' కార్యక్రమం అంచనాలకు మించి విజయవంతం అయ్యిందన్నారు. అనుకున్న దానికన్నా రెట్టింపుగా పార్టీ నేతలు, కార్యకర్తలు సమరోత్సాహంతో ఈ కార్యక్రమానికి వచ్చారన్నారు దీంతో టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు వెన్నుల్లో వణుకు పుట్టిందన్నారు. అందుకే హడావుడిగా ప్రెస్‌మీట్ పెట్టి టూరిజం, రాజమహేంద్రవరం అభివృద్ధి, గోదావరి రివర్ ఫ్రంట్ నిర్మాణం, ఘాట్ల సుందరీకరణ, అనుసంధానం అంటూ ఆదిరెడ్డి వాసు పాటపాడుతున్నారన్నారు. ఇది కాపీ పేస్ట్ డిక్లరేషన్ అన్నారు. 16 ఏళ్లగా టిడిపి పాలకులు నగరాభివృద్ధిని పట్టించు కోలేదన్నారు. ఆదిరెడ్డి కుటుంబానికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నగర ప్రజలు ఆదిరెడ్డి కుటుంబానికి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

9వ డివిజన్‌లో మంత్రి వేణు ప్రచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని 19వ డివిజన్‌లో వైసిపి అభ్యర్థి, మంత్రి చెల్లుబోయిన వేణు గురువారం ప్రచారం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు గొందేశి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసలు వైకాపాకు ఎందుకు ఓట్లు వేయాలన్నది మంత్రి వేణు ప్రజలకు వివరించారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మింది నాగేంద్ర, దుంపా చంద్రారెడ్డి, మమత బ్రహ్మానంద రెడ్డి, కర్రి బాబ్జిరెడ్డి, రాజమౌళి, అంగాడ సత్య ప్రియ తదితరులు పాల్గొన్నారు

అల్లా దీవెనలు అందరిపైనా ఉండాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అల్లా దీవెనలు అందరిపైనా ఉండాలని వైసిపి సిటీ నియోజకవర్గ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. గురువారం నగరంలోని పలు మసీదుల్లో నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎంపీ భరత్ పాల్గొన్నారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ముస్లిములు సేవాతత్పరత ఆదర్శనీయమన్నారు. అల్లా బోధనలు అనుసరణీయమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాలకు తనను ఆహ్వానించిన ముస్లిములకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, ఆజ్జరపు వాసు, హబీబ్లా ఖాన్, కరిముల్లా ఖాన్, షేక్ సుభాణీ పాల్గొన్నారు.

తూర్పు కాపులను ఆదుకుంటా..

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పు కాపుల సంక్షేమానికి కృషి చేస్తామని, వారిని అన్ని విధాలా ఆదుకుంటామని ఎంపీ, సిటీ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ హామీ ఇచ్చారు. గురువారం కొంతమూరు మనీషా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తూర్పు కాపుల ఆత్మీయ సమావేశానికి రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా ఎంపీ భరత్, చోడవరం సిటింగ్ ఎంఎల్‌ఎ కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. సభలో ఎంపీ భరత్ మాట్లాడుతూ తూర్పు కాపుల సామాజిక ఉన్నతి కోసం సిఎం జగన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేత మజ్జి అప్పారావు, దండా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కూటమితోనే ప్రజాసంక్షేమం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కూటమితోనే ప్రజా సంక్షేమం సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి వాసు, పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్ అన్నారు. 35వ డివిజన్‌లో ఇన్‌ఛార్జ్ కరగాని వేణు ఆధ్వర్యంలో నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు యాళ్ల ప్రదీప్ తదితరులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఓట్లు అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ కూటమి గెలిస్తేనే రాష్ట్రంలో సుపరి పాలన సాధ్యమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం అభివద్ధి దిశగా పయనిస్తుందన్నారు. జగన్ పాలన అంతా మాయేనని అన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నక్కళ్ళ హరి, అనిశెట్టి నాగరాజు, భాస్కర్, సత్తిబాబు, సింహా వెంకటేష్, జాగు సత్తిబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనసీమను కలహాల సీమగా మార్చారు

(మొదటి పేజీ నుంచి)

పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని, ఆర్‌బికెల ద్వారా జగన్మోహన్‌రెడ్డి మాఫియా అవినీతికి పాల్పడుతుందని ఆరోపించారు. కేరళ తమిళనాడు తరహాలో కొబ్బరి బోర్డు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాడు-నేడు రెండవ దశ దశ పనులు నేటికీ పూర్తిగా కాకుండా అసంపూర్ణంగానే ఉన్నాయన్నారు. అప్పనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాలుగు వేల ఎకరాలకు నీరు అందించే విధంగా రూ.40 కోట్లతో అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని పవన్ ప్రశ్నించారు ఎదురుబిడెం కాజ్‌వే ఏర్పాటుకు రూ.25 కోట్లు, ఏటిగట్లు బలోపేతానికి రూ. 30 కోట్లు విడులు కేటాయిస్తామన్న జగన్ హామీలు నీటి మూటలుగానే మిగిలాయన్నారు. ప్రజలందరూ కూటమికి మద్దతు పలకాలని పవన్ కళ్యాణ్ కోరారు. తాను సినిమాల్లో నటించి సంపాదించిన డబ్బులతో కౌలు రైతులకు పంచిపెట్టానన్నారు. చిరంజీవి రూ.5 కోట్లను పార్టీకి విరాళం ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి గంటి హరీష్‌మాధూర్, పి.గన్నవరం నియోజకవర్గం జనసేన పార్టీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ, అమలాపురం అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పవిత్రతకు ప్రతీక 'రంజాన్'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

త్యాగాలకు, పవిత్రతకు, సేవా భావానికి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని రాజమహేంద్రవరం సిటీ టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు అన్నారు. నెహ్రూనగర్ తదితర ప్రాంతాల్లోని పలు మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనారిటీ నాయకులు వారి వెంట ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండల మదర్ థెరిసా సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చాగల్లు గ్రామ శివారు ఇందిరమ్మ కాలనీలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సేవా సమితి అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాసరావు దీన్ని ప్రారంభించారు. బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిములకు పుచ్చకాయల పంపిణీ

ప్రజాశక్తి - నల్లజర్ల

రంజాన్ సందర్భంగా పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా. అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో నల్లజర్లలో ఉన్న ముస్లిములకు పుచ్చకాలయను పంపిణీ చేశారు. పార్డ్ ఇండియా ఫౌండర్ బేతాళ వీరస్వామి ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్డ్ ఇండియా నల్లజర్ల మండలం అధ్యక్షులు మహ్మద్ ఇలియాస్ షరీఫ్, పార్డ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ దూబకుంట్ల రాజారావు, సోమిశెట్టి వెంకట్రావు, పార్డ్ ఇండియా ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ బొండల శ్రీనివాసరావు, కూరపాటి నాగరాజు, పెప్పీ శ్రీనివాస్, గాలింకి హేమ కుమార్, మసీద్ ఇమామ్ షేక్ సుభాణి, షేక్ రఫీ, ఆలీ సాహెబ్, ఆంధ్ర హోటల్ మీరా, అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి గెలుపునకు కృషి

ప్రజాశక్తి-గోకవరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపిపి సుంకర శ్రీవల్లి, వైసిపి నాయకుడు వీరబాబు అన్నారు. గురువారం గోకవరంలోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో వైసిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వైసిపి గెలుపు కోసం ప్రతిఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు. వైసిపి చేపల్లిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, అక్షింతల రాజా, నరాల శెట్టి నరసయ్య, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు అరుణకుమారి శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం దారవరంలో గురువారం మసీదు వద్ద ముస్లిములకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొనిగే రాంబాబు, నియోజవర్గ నాయకులు గద్దం సాయిబాబా, నాగభూషణం, గుమ్మాపు జాన్, తదితరులు పాల్గొన్నారు.

అగ్నికి దగ్ధమైన పూరిళ్లు

కొండవరంలో మూడు పూరిళ్లు దగ్ధం

రూ.20 లక్షల ఆస్తి నష్టం

ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

మండలంలోని కొండవరం గ్రామంలో మూడు పూరిళ్లు దగ్ధం కావడంతో సుమారు రూ.20 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. కొండవరం గ్రామం గొల్లపేటకు చెందిన మోకుర్తి సత్తిబాబు గేదెల పాకలో బుధవారం మధ్యాహ్నం సమీపంలో ఉన్న చెత్తను దగ్గరకు చేర్చి నిప్పు పెట్టాడు. దీంతో అగ్గి రవ్వలు ఇంటికి అంటుకోవడంతో సమీపంలో ఉన్న అన్నదమ్ములు వెంకటరమణ, వీరస్వామి పూరిళ్లకు మంటలు వ్యాపించాయి. అదే సమయంలో సత్తిబాబు ఇంట్లో గ్యాస్ బండ పేలడంతో మంటలు తీవ్రంగా వ్యాపించాయి. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలు అదుపు చేసే ప్రయత్నం చేసిన అప్పటికే మూడు పూరిళ్లు పూర్తిగా దహనం అయ్యాయి. దీంతో వారు కట్టుబట్టలతో మిగిలారు. ఈ ప్రమాదంలో రూ.20 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని స్థానికులు తెలిపారు.

ఎన్నికల కోసమే చెక్ పోస్ట్‌ల ఏర్పాటు: ఎస్‌పి

ప్రజాశక్తి - కరప

చెక్ పోస్ట్ వద్ద సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్‌పి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలోనే పోలీసు బలగాల సన్నద్ధతను క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా నిరంతర పర్యవేక్షణకై చెక్ పోస్ట్‌లను ఏర్పాట్లు చేసినట్లు ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ తెలి పారు. గురువారం మండలంలోని వలువోట్ల ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ధన, మద్యం, నాటు సారాయి, ఎన్నికల తాయిలాల సంబంధిత ప్రలోభాలకు గురిచేసే వస్తు సామాగ్రి రవాణాకు అడ్డుకట్ట వేసే ఉద్దేశ్యంతోనే చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. కాకినాడ జిల్లాకు అనుసంధానించే అంతర రాష్ట్ర, అంతర జిల్లా సరిహద్దుల వద్ద వీటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కోనసీమ జిల్లా సరిహద్దు వేలంగి, జగన్నాథగిరి గ్రామాలు, తూర్పు గోదావరి జిల్లా సరిహద్దు గొల్లల మామిడాడ వద్ద నిర్వహించబడుతున్న చెక్ పోస్ట్‌ల వద్ద పోలీసులు నిర్వహిస్తున్న వాహన తనిఖీలను పరిశీలించి, స్థానిక పోలీసు అధికారులకు వాహన తనిఖీల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నియామవళిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్ పోస్ట్‌లకు ఏర్పాటు చేసిన సిసి కెమెరాల నిర్వహణ, స్థానిక పోలీసు అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించుకుంటూ సక్రమ నిర్వహణ ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కాకినాడ రూరల్ సిఐ శ్రీనివాస్, కరప, గొల్లపాలెం, పెదపూడి ఎస్ఐలు పాల్గొన్నారు.

పట్టణ పోలీస్ స్టేషన్‌లో ప్రచార వాహనాలు

ప్రచార వాహనాలు సీజ్.. కేసు నమోదు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రచారాలు చేస్తున్న ప్రచార వాహనాలను ఎన్నికల అధికారులు సీజ్ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘించి ప్రచారం చేస్తున్న వైసిపికి చెందిన మూడు వాహనాలు, జనసేన పార్టీకి చెందిన ఒక ప్రచార వాహనాన్ని సీజ్ చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తరలించారు. నిబంధన ప్రకారం ప్రచార వాహనాలకి ఒకటే ఫ్లెక్సీ ఉండాలని, అయితే ఇందుకు విరుద్ధంగా ఆటోలకు మూడు వైపులా ఫ్లెక్సీలు కట్టారని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి ప్రచారం చేస్తున్న వాహనాలను సీజ్ చేసి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశం కల్పించడమే లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం

సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్ రావు

టెన్త్ పాసైన విద్యార్థుల్లో ప్రతిభావంతులను గుర్తించి, వారికి తర్ఫీదునిచ్చి ఉన్నత స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం కల్పించడమే లక్ష్యమని కెజిబివి సెక్రటరీ డి.మధుసూదన్ రావు అన్నారు. ఎపి షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం ఎస్/16 జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుద్ధ విహార్ నందు గురువారం అంబేద్కర్ ఆశయ సాధన పే బ్యాక్ టు ద సొసైటీలో భాగంగా జరిగిన సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో మధుసూదన్ రావు పాల్గొని ప్రసంగించారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులను పదో తరగతి పాసైన అనంతరమే మంచి తర్ఫీదు ఇచ్చి ఉన్నత స్థాయి విద్యాసంస్థలలో సీట్లు పొందే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తాను ఎదుర్కొన్న అనేక సమస్యలను వివరించారు. ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షులు బత్తుల నకుల రాజు గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమ ంలో అల్లవరం ఎంఇఒ కె.కిరణ్ బాబు, ఎస్‌ఎస్ఎ ఎపిఎం ఎం.ఎకె.భీమారావు, ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఆర్థిక కార్యదర్శి సాధనాల సత్యనారాయణ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుంట్రు వెంకటేశ్వరరావు, కె.ఘన సత్యనారాయణ, ఎంఈఓ వెంకట రమణ, నక్కా దేవిడ్రాజు, రూపస్ రావు, గెద్దం ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కానరాని చలివేంద్రాలు

దాహార్తి తో ప్రజల పాట్లు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఎండల తీవ్రత రోజు రోజుకీ పెరుగుతుండటంతో బయటకి రావాలంటేనే ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వాలు చలివేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్నా మండల వ్యాప్తంగా ఎక్కడా చలివేంద్రాలు కానరావడం లేదు. మండలంలో 16 గ్రామ పంచాయతీల ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం జిల్లా మండల కేంద్రాల్లోని ప్రభుత్వ కార్యాలయాలకు వస్తుంటారు. అయితే ఏ కార్యాలయం లోనూ కనీసం తాగడానికి మంచినీళ్ల చలివెంద్రాలు లేక పోవడంతో ఎవరిని అడగాలో తెలియక వివిధ పనులు వచ్చే వారు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. దీంతో వారు ప్రయివేటు షాపుల్లో శీతల పానీయాలు కొనుక్కోవల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని కార్యాలయాలకు వచ్చే వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మండలంలోని గ్రామాల్లో చలివెంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడితే ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు.

టిడ్కో ఇళ్ల దస్తావేజులు పోయినవి

కంచర్ల సుధారాణి కమ్యూనిటీ ఆర్గనైజర్ మెప్మా కార్యాలయం, మున్సిపల్ కార్పొరేషన్, గోకవరం బస్టాండ్ ఎదురుగా రాజమహేంద్రవరంలో ఉద్యోగం చేస్తున్న నేను ఈదిగువ గల టిడ్కో ఇళ్ల దస్తావేజులు ఆర్హులైన లబ్ధిదారుల పేరున రిజిస్ట్రేషన్ కాబడిన

సేల్ డీడ్ దస్తావేజులు:

1) Uppuluri Madhavi - 3412/2022 - 5/2/2022
2) Savarapu Jayamani - 3410/2022 - 5/2/2022
3) Jujjuri Veera Venkata Devi Swaroopa - 3407/2022 - 5/2/2022
4) Sankarana Bharathi - 3409/2022 - 5/2/2022
5) Thagarampudi Challamma - 3414/2022 - 5/2/2022
6) Bodduri Sandya Rani - 8235/2022 - 10/21/2022
7) "MANGALAGIRI ADILAKSHMI" - 1485/2023 - 3/1/2023

మార్టిగేజ్ దస్తావేజులు:

1) Boora Padma - 5258/2023 - 26/07/2023
2) Burada Suryakumari - 5174/2023 - 24/07/2023
3) Eluri Lakshmi - 5262/2023 - 26/07/203
4) Ganta Vimala - 5173/2023 - 24/07/2023
5) GUBBALA MADHULATHA - 5177/2023 - 24/07/2023
6) Inupakuthika Anantha Lakshmi - 5176/2023 - 24/07/2023
7) Kakinada Ananthalakshmi - 5190/22023 -24/07/2023
8) Kowluri Suseela - 5195/2023 - 24/07/2023
9) Kunchada Bhagyalakshmi - 5261/2023 - 26/07/2023
10) Makani Aparna - 5172/2023 - 24/07/2023
11) NAMBURI ARUNA - 5170/2023 - 24/07/2023
12) Nodagala Krishnaveni - 5185/2023 - 24/07/2023
13) Nunna Venkata Ramana - 5193/2023 - 24/07/2023
14) Pabolu Siva Parvathi - 5178/2023 - 24/07/2023
15) Palavalasa Vijaya Lakshmi - 5264/2023 - 26/07/2023
16) PELLIKALA Nagarathnam - 5191/2023 - 24/07/2023
17) Pentakota Vijayalakshmi - 5259/2023 - 26/07/2023
18) Penupothula Anantha Lakshmi - 5175/2023 - 24/07/2023
19) PONNAGANTI VARALAKSHMI - 5186/2023 - 24/07/2023
20) POTHALA ANURADHA - 5194/2023 - 24/07/2023
21) PUJARI SURYUDU - 5183/2023 - 24/07/2023
22) RESI SATYAVATHI - 5265/2023 - 26/07/2023
23) Saragada Sattamma - 5171/2023 - 24/07/2023
24) Sunkara Vara Lakshmi - 5187/2023 - 24/07/2023
25) Sunnam Vijayadurga - 5180/2023 - 24/07/2023
26) Teki Nooka Rathnam - 5184/2023 - 24/07/2023
27) Thadi Ramu - 5263/2023 - 26/07/2023
28) Valluri Govindamma - 5188/2023 - 24/07/2023
29) Veeravalli Seshu Kumari - 5192/2023 - 24/07/2023
30) Vemana Hemakanthi - 5189/2023 - 24/07/2023
31) Vemula Lakshmi - 5181/2023 - 24/07/2023
32) VEMULA LAXMI - 5182/2023 - 24/07/2023
33) Yerra Chandravathi - 5179/2023 - 24/07/2023

నెంబర్లు గల దస్తావేజులు ది. 08-4-2024వ తేదీన నేను రాజమండ్రి నగరపాలక సంస్థ నుండి సంబంధిత బ్యాంకు వారికి అందజేయుటకు వెళ్ళుచుండగా గోకవరం బస్టాండు మార్గం మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబర్లు గల దస్తావేజులు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

మెప్మా కార్యాలయం
మున్సిపల్ కార్పొరేషన్
గోకవరం బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం

నేటి నుంచి పిఒ, ఎపిఒలకు శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల విధుల్లో ఉండే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శుక్ర, శనివారాల్లో రెండు రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు తెలిపారు. కాకినాడ పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లును గురువారం ఆయన పరిశీలించారు. రిటర్నింగ్ అధికారి వెంకటరావు మాట్లాడుతూ మొత్తం 800 మందికి ఇచ్చే శిక్షణలో రోజుకి 400 మంది పిఒ, ఎపిఒలకు శిక్షణ ఇస్తామన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ జరుగుతుందన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు విధులు, ఇవిఎం, వివి ప్యాట్ల పనితీరు తదితర అంశాలపై శిక్షణ జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన మాస్టర్ ట్రైనర్లు వీరికి శిక్షణ ఇస్తారన్నారు.

స్ట్రాంగ్ రూమ్ సందర్శన

మెక్లారిన్ గ్రౌండ్‌లోని స్ట్రాంగ్ రూమ్‌ను రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు గురువారం సాయంత్రం సందర్శించారు. డిఎస్‌పి హనుమంతరావు ఇతర ఎన్నికల అధికారులతో కలిసి అక్కడ కల్పించాల్సిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, తహశీల్దార్ చల్లన్న దొర, ఎఇ రమేష్, సర్వేయర్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Junior Civil Judge at Kakinada
O.S. No. 457/2020

Between:
Canara Bank (Previously Syndicate Bank), Rep. by its Senior Branch Manager Vakalapudi Branch, Kakinada ...*Plaintiff*

AND

Pedapudi Mangatayaru and another ...*Defendants*

To:
D-2: Velisetti Mamatha, W/o. Ramanaidu, aged 25 years, Business, D.no. 1-125, Main Road, Thimmapuram, Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 07-5-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

VEGULLA VENKATA RAMANA MURTHY
Advocate, Kakinada
Cell: 9866033899

In the Court of the Principal Junior Civil Judge at Kakinada
O.S. No. 814/2022

Between:
Canara Bank (Previously Syndicate Bank), Dairy Farm Centre branch, Kakinada, Rep. by its Branch Manager & its General Power of Attorney Holder Vedula S.Gopi Ashish Bharadwaj. ...*Plaintiff*

AND

Avala Manga Gowri and another ...*Defendants*

To:
D-1: Avala Manga Gowri, W/o. Murthy, aged 38 years, Business, D.No. 1-442/16, Rayudupalem Village, Ramanayyapeta Panchayat, Kakinada Rural Mandal.

D-2: Avala Murthy, S/o. Apparao, aged 45 years, Business, D.No. 1-442/16, Rayudupalem Village, Ramanayyapeta Panchayat, Kakinada Rural Mandal.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 23-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

VEGULLA VENKATA RAMANA MURTHY
Advocate, Kakinada
Cell: 9866033899

పత్రికా ప్రకటన (శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

In the Court of the Hon'ble Addl. Judicial Ist Class Magistrate Judge Cum Prl. Junior Civil Judge, Ramachandrapuram
O.S. 306/2019

Between:
Ramesh Kumar ...*Plaintiff*

AND

1) Chollangi Subbarao (died)
2) Chollangi Govindaraju @ Govindu
3) Chollangi Annavaram @ Satyanarayana
4) Chollangi Satya Durga

...*Defendants*

(As per the I.A. No. 131/2022, Order date 21-11-2022 the 2nd to 4th Defendants are added as LRS of 1st Defendant)

3వ ప్రతివాది:
Chollangi Annavaram @ Satyanarayana, S/o. late Subbarao, Occ: Cultivation, age 48 years, D.No. 2-46, R/o. Navrathnala Garuvu, H/o. Velampalem, Ramachandrapuram Mandal, Ramachandrapuram DMC.

పై నెంబర్ గ్రంథంలో పై వాది పరిహారం నిమిత్తం పై కోర్టులో మీపై దావాను దాఖలు చేయగా, సదరు కోర్టు వారు అనేక పర్యాయములు దావా సమన్లు కోర్టు నుండి పంపగా మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. అందుపై శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు దావా సమన్లు అమలు జరుపుటకు దివి. 18-04-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు గాని, మీ తరుపున ప్లీడరు గాని శ్రీ కోర్టు వారి ఎదుట **దివి. 18-04-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ తరుపున ఆక్షేపణలు ఏమైనా ఉంటే దాఖలు చేయగలరు. లేనియెడల మీ తరుపున శ్రీ కోర్టు వారు పరోక్షము ఉత్తర్వులు చేయగలరు.

K.GOVINDA RAJULU
Advocate, Kunduru
K.Gangavaram Mandal
Cell: 9866470830

రామచంద్రాపురం
ది.10-04-2024

కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలకు ప్రగతిశీల పత్రం

ఎఐసిసి ఎన్నికల పరిశీలకుడు మనోజ్ చౌహాన్

ప్రజాశక్తి-అమలాపురం

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రజలందరికీ న్యాయాన్ని అందించే ప్రగతిశీల పత్రమనిఎఐసిసి పరిశీలకులు మనోజ్ చౌహన్ అన్నారు. గురువారం అమలాపురం పట్టణంలోని హోటల్ సామ్రాట్ ఫంక్షన్ హాల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశం జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు అధ్యక్షతన జరిగింది. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తర్వాత జరిగిన సమావేశంలో మనోజ్ చౌహాన్ మాట్లాడారు. సమాజాన్ని మతపరంగా విభజిస్తూ విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపిని ఓడించకపోతే దేశానికి ప్రమాదం వస్తుందన్నారు. దేశంలోని విభిన్న జాతులను మతాలను, ప్రాంతాలను ఐక్యంగా కలిపి ఉంచే శక్తి జాతీయ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉన్నదని చౌహాన్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రకటించిన ఐదు గ్యారంటీలను, రాష్ట్రస్థాయిలో ప్రకటించిన 9 గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకెళ్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రేమతో సమాజాన్ని ఐక్యం చేసే లక్ష్యంతో సాగిందని వివరించారు. భారత్ జోడో న్యాయ యాత్రలో ప్రజల నుంచి వచ్చిన ఆకాంక్షలను మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ అయిదు గ్యారంటీల రూపంలో పొందు పరిచిందని అన్నారు. మరొక ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీలకు పార్టీ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించిందని, ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రజలకి ఏమి మేలు చేయనున్నదో వివరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, ముమ్మిడివరం అభ్యర్థి పాలెపు ధర్మారావు, కొత్తపేట అభ్యర్థి రౌతు ఈశ్వరరావు, రామచంద్రపురం అభ్యర్థి కోట శ్రీనివాసరావు, రాజోలు అభ్యర్థి సరెల్ల ప్రసన్నకుమార్, అమలాపురం అభ్యర్థి అయితా బత్తుల సుభాషిని, మండపేట అభ్యర్థి కామన ప్రభాకర్ రావుల తో పాటు ఎపిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాసరావు, ముసిణి రామకృష్ణారావు, ఎఐసిసి సభ్యులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ప్రధాన కార్యదర్శి మాచవరం శివన్నారాయణ, తదితరులతో పాటు జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, పలు అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

సమావేశంలో మాట్లాడుతున్న మనోజ్ చౌహాన్

ముమ్మరంగా వాహన తనిఖీలు

ప్రజాశకి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీని అధికారులు ముమ్మరం చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో రామచంద్రపురం బైపాస్ రోడ్ లోనూ, ద్రాక్షారామ యానాం రోడ్డులోని వేగాయమ్మ పేట వద్ద తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ఉదయం నుండి రాత్రి వరకు కొనసాగిస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో వాహనాల్లో నగదు, మద్యం వంటివి తరలిస్తారని ముందు జాగ్రత్తగా తనిఖీలను ముమ్మరం చేశారు. వేగాయన్నపేట తనిఖీ కేంద్రం వద్ద డివిజనల్ ఇంజినీర్ సూర్యనారాయణ, పోలీసులు, కెమెరామెన్ సహకారంతో వాహనాల తనిఖీని చేపట్టారు. మే 13 ఎన్నికలు పూర్తయ్యే వరకు తనిఖీలు కొనసాగుతాయని ఈ సందర్భంగా డిఇ సూర్యనారాయణ వివరించారు. యానాం నుంచి ద్రాక్షారామ వరకు గల పరిసర ప్రాంతాల వాహనాలన్నీ ఈ మార్గం గుండానే వస్తాయని దీనితో ముందస్తు జాగ్రత్తగా ఎన్నికల అధికారులు ఇక్కడ తనిఖీ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.

వేగాయమ్మ పేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులతో పిల్లి సూర్యప్రకాష్

సూర్య ప్రకాష్‌కు విశ్వబ్రాహ్మణ సంఘం మద్దతు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ గ్రామంలో నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన సమావేశంలో విశ్వబ్రాహ్మణులు పిల్లి సూర్య ప్రకాష్ మద్దతు తెలిపారు. వారికి పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సూర్య ప్రకాష్ విజయానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాస రాజు , వైసిపి ప్రతినిధులు, నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు కొసనా భీమశంకర్, కాలధరి వెంకటేశ్వరరావు, నెదునూరి సూరిబాబు, చెట్లరీ శివ, కొసన కాశీశ్వర్ రావు, కొసన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విప్పర్తి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మామిడికుదురు

మానేపల్లి, వాడ్రవుపల్లి గ్రామాల్లోగురువారం పి.గన్నవరం వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో అమలుచేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ ర్యాలీ లో మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరీదేవి, పితాని నర్సింహారావు, తులా గోపాలకష్ణ, బొరుసు నరసింహమూర్తి, రోజారాణి తదితరులు పాలుగున్నారు.

నేడు పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని డివిజన్ ఎగ్జిక్యూటి ఇంజినీర్ కె. విజయ నంద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామచంద్రపురం మండలంలో 33/11 కెవిఆర్ సిపి టౌన్ సబ్ స్టేషన్‌లో-2, ఫీడర్ అత్యవసర మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వివరించారు. దీనితో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కోర్టు ఆవరణలోను, మోడరన్ కాలేజ్, బ్రాడీపేట, స్టేట్ బ్యాంక్ మెయిన్ రోడ్డు, మార్కెట్ సెంటర్ వరకు ముచ్చిమిల్ రోడ్డు హరిబాబు మిల్లు వరకు, చప్పిడి వారి సావరం, ఆదర్శ హాస్పిటల్ ఏరియా, అఫీషియల్ కాలనీ, రత్నంపేట లలిత నగర్, భాష్యం స్కూల్‌ఏరియా ల్లో సాయంత్రం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఘనంగా కుంతీదేవి జాతర

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని జొన్నాడలో ఐదేళ్లకు ఒక్కసారి జరిగే కుంతీదేవి అమ్మవారి జాతర సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన నియోజకవర్గ టిడిపి యువ నేత బండారు సంజీవ్, పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వారికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. అలాగే టీడీపీ నేతలు తాడి శ్రీనివాసరెడ్డి, గొడవర్తి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు దాతల నుంచి సేకరించిన విరాళాలతో జాతర ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీకి సంజీవ్ చేతుల మీదుగా అందజేశారు.

డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

మాచవరం గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్యతో సతమతమవుతుందని ఈ సమస్య అనేకసార్లు ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాలేదని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచులు సమైక్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి తదితరులు టిడిపి అధినేత నారా చంద్రబాబు విన్నవించారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోరుతూ గురువారం అంబాజీపేట లో నిర్వహించిన కూటమి అభ్యర్థుల ప్రచార సభలో చంద్రబాబుకు వినతి పత్రాన్ని ఆమె అందజేశారు. జిల్లాలో ప్రతి గ్రామంలోనూ డంపింగ్ యార్డ్ సమస్య నెలకొని ఉందని , అలాగే పంచాయతీకి సంబంధించిన విద్యుత్ దీపాల బిల్లులు సర్పంచుల సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. చెత్తను రోడ్ల పక్కన తగలబెట్టడంతో వచ్చే పొగతో రహదారిపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలపై టిడిపి అధినేతకు ఆమె వినతిపత్రం అందిచినట్లు తెలిపారు.

బూత్ ఇన్‌ఛార్జులతో ఎంఎల్‌ఎ సమావేశం

ప్రజాశకి-మండపేట

మండపేట మండలం, జెడ్.మేడపాడు, రాయవరం మండలం, వి.సావరం గ్రామాల్లో బూత్ ఇన్‌ఛార్జ్ లు, కుటుంబ సాధికార సారథులు, నాయకులు, కార్యకర్తలతో గురువారం ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వైఎస్ జగన్ చేతకాని పాలనతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనుడు వైఎస్ జగన్ అని విమర్శించారు. కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మన దేశంలో అప్పు చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందన్నారు. సెక్రటరియట్ కూడా వదలకుండా కుదువ పెట్టారన్నారు. రాష్ట్రంలో అరాచక దోపిడీ పాలన పోవాలంటే టిడిపి-జనసేన-బిజెపి కూటమి అధికారంలోకి రావాలన్నారు. వైసిపిని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమ ంలో జనసేన నాయకులు వెలగల వీర్రెడ్డి, వాసంశెట్టి సుబ్రహ్మణ్యం, టిడిపి నాయకులు కొవ్వూరి భాస్కరరెడ్డి, జెడ్.మేడపాడు సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్, ఈదిపల్లి మంగరాజు, వడ్డి అర్జున రావు, సంగిశెట్టి అమ్మన్న, ఎలుగు బంటి నాగయ్య, పిడుగు హరిబాబు, అత్తిలి వెంకన్నబాబు, తదితర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

ప్రజాగళం సభకు తరలిన నాయకులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

అమలాపురంలో గురువారం నిర్వహించిన టిడిపి అధినేత చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొనే ప్రజాగళం సభకు టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు మోటార్ సైకిళ్లు, కార్లు, ఆటోలపై తరలి వెళ్లారు.తరలి వెళ్లిన వారిలో టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు రవణం మధు, మద్దింశెట్టి సీతారామస్వామి, పెయ్యల దుర్గారావు, గొలకోటి సత్తిరాజు, మట్టపర్తి నాగేశ్వరరావు, గాలి దేవర సురేష్, చిక్కం కాసు, జిన్నూరి శ్రీను, చీకట్ల ఏసు బాబు, కడలి శ్రీను తదితరులు ఉన్నారు.

ఉప్పలగుప్తం నుంచి తరలి వెళుతున్న నాయకులు

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి -రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఐలాండ్ గ్రామమైన శేరిలంక గ్రామంలో రామచంద్రపురం ఎంఎల్ఎ టిడిపి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ గురవారం పర్యటించారు. ఈ సందర్భంగా మేడిశెట్టి రవికుమార్, అక్కల రిశ్వంత్ రాయ్, తాడి వీరభద్రరావు, రవ్వా నాగభూషణం ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పొలిశెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్, పొలిశెట్టి సూర్యనారాయన, పొలిశెట్టి శ్రీను, పొలిశెట్టి శివ దేవు వీరభద్రరావు, పొలిశెట్టి సురేష్ టిడిపిలో చేరారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో వాసంశెట్టి సుభాష్

పలు గ్రామాల్లో పొన్నాడ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండలంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గురువారం న్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని నడవపల్లి, కుండలేశ్వరం గ్రామాల్లో పితాని బాలకృష్ణతో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు అడుగడుగునా హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైసిపి ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు మహాత్మ జ్యోతీరావ్ పూలే

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలతోపాటు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాయి. **కాకినాడ** స్థానిక జిజిహెచ్ సెంటర్‌లోని పూలే విగ్రహానికి కలెక్టర్ జె.నివాస్, జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ ఎన్‌వివి సత్యనారాయణ, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పూలే జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుంటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకోవచ్చనన్నారు. దేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి పూలే అని కొనియాడారు. ఏ జాతి వల్ల భేదాలు రాకూడదని ఆయన సంకల్పించారన్నారు. ఈనాటికి ఆయన స్ఫూర్తిని తీసుకుని ముందుకు నడవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమాధికారి ఎం.లల్లి, బిసి కార్పొరేషన్ ఇడి అద్దంకి శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ జెడి డివి.రమణమూర్తి, జౌళి శాఖ ఎడి పెద్దిరాజు, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారులు టివిబి. ప్రసాద్, ఎన్.రాజేశ్వరి, బిసి సంక్షేమ సంఘాల నేతలు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక రాజు గారి కోటలో ఉన్న టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిల్లి చిన్న, బర్ల అప్పారావు, రాయుడు శ్రీను, ప్రకాష్, నల్ల శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణంలో పూలే జయంతి కార్య క్రమాలు ఘనంగా జరిగాయి. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎపిఇపి డిసిఎల్ కార్యాలయంలో డిఇ ఎవిఎల్ ఎన్.ప్రసాద్ పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీ ల్దార్ ఆర్.శ్రీనివాస రావు, ఎపిఇపి డిసిఎల్ ఎఇ రమేష్‌కుమార్, విఆర్‌ఒ లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇంద్ర పాలెం పూలే భవనం వద్ద పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి, ఇంద్రపాలెం మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు, మన ఊరు మన బాధ్యత వ్యవస్థాపకులు అధ్యక్షులు మేడిశెట్టి రాంబాబు, చింతపల్లి ఉదయ్‌భాస్కర్, కెవి. సత్యనారాయణ, వైసిపి నాయకులు రాయ్, బొంతు లీలా కృష్ణ, జనసేన నాయకులు గవర శ్రీరాములు, టిడిపి గ్రామ అధ్యక్షుడు పండూరి జయకృష్ణ తదితరులు పాల్గొని పూలేకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు, అడబాల రత్న ప్రసాద్, చంద్రరావు, అడబాల సత్యనారాయణ పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఎంపిపి రాయుడు సునీత, ముమ్మిడివరం ఎఎంసి చైర్మన్ కుడిపూడి శివన్నారాయణ, రాయుడు గంగాధర్, దున్న జనార్దన్ రావు, విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు గెద్దం శ్రీనివాసరావు, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బతి ఫణీశ్వరరావు, పూలే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ప్రతినిధులు కాశి రవీంద్ర, గుత్తుల మల్లేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, వళ్ళు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు పాల్గొన్నారు. **జగ్గంపేట** మండలంలో పలు గ్రామాల్లో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వైసిపి నాయకుడు ఒమ్మి రఘురాం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టిడిపి నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్ నివాస్

గ్రామాల్లో ఎన్నికల కోలాహలం..

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో వైసిపి, టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని కోలాహలంగా నిర్వహించారు. ఇంటింటా తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. **కాకినాడ** స్థానిక 30వ డివిజన్‌లోని మెయిన్ రోడ్డు, గోల్డ్ మార్కెట్ సెంటర్, మసీద్ సెంటర్ తదితర ప్రాంతాల్లో టిడిపి అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, నాయకులు గ్రంధి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. **పిఠాపురం** పట్టణంలోని 16, 17 వార్డుల్లో మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్-ఎస్.వర్మ పవన్ కల్యాణ్ గెలుపుకోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, దుర్గాడ విజయలక్ష్మి, సత్తిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని అచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ప్రతిపాడు వైసిపి అభ్యర్థి వరుపుల సుబ్బారావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వాసిరెడ్డి జమీలు, తాతాజీ, తిరుమల రాయలు, శర్నం శ్రీను, తదిరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని సిరివాడ గ్రామంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ విత్తనాల వెంకట రమణ, నిమ్మకాయల రంగనాగ్, కొత్తెం వెంకట శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే జె.తిమ్మాపురంలో రాజప్ప నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గ్రామానికి చెందిన పలువురు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో ఇ.సుబ్బారావు, మల్లిపూడి రామచంద్ర ప్రసాద్, కందుల విశ్వేశ్వరరావు, మీనవల్లి శ్రీనివాస్, ఎన్నం రామన్న చౌదరి, బులి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణ శివారు యానాదుల కాలనీ చెందిన మాజీ కౌన్సిలర్ పంతాడి ధనరాజు తోపాటు పలువురు కాలనీ ప్రజలు టిడిపిలో చేరారు. ఇటీవల కాలంలోనే పంతాడి ధనరాజు వైసిపిలో చేరారు. తిరిగి ఆయన టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంఎల్‌ఎ చినరాజప్ప పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 28, 29, 30 వార్డుల్లో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజేసు, వార్డు కౌన్సిలర్, ఇతర నాయకలు పాల్గొన్నారు. అలాగే వేట్లపాలెం శివారు దోమాడుపాకల గ్రామంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ, కుమార్తె సాత్విక, రాష్ట్ర బిసి అయ్యర్క కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని జి.మేడపాడు గ్రామంలో తెలుగు రైతు కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి(శ్రీనుబాబు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు పాల్గొన్నారు. **కిర్లంపూడి** మండలంలోని ముక్కొల్లు గ్రామంలో టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వా వీరబాబు, తోట సర్వారాయుడు, సర్పంచ్ జ్యోతుల రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** రూరల్ మండలంలోని సర్పవరం గ్రామం లో జనసేన పార్టీల అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను గెలిపించాలని టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, అభ్యర్థి పంతం నానాజీ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జగ్గంపేట** టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ జగ్గం పేటలోని అంబేద్కర్ కాలనీలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, మారి శెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలోని తాళ్ళరేవు గ్రామంలో టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తుల సాయి, గంగ సూర్యనారాయణ, దూలిపూడి వెంకట రమణ, పొన్నమండ రామలక్ష్మి, వాసంశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు. **ఏలేశ్వరం** స్థానిక ఆర్‌టిసి కాలనీలో టిడిపి ప్రత్తిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభ విజయం కోసం ఆమె తనయుడు సాయి తర్షిత్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మూది నారాయణ స్వామి, బొదిరెడ్డి గోపి, అలమండ వీరరాఘవస్వామి, సూతి బూరయ్య, తదితరులుపాల్గొన్నారు.

సామర్లకోటలో ఎన్నికల ప్రచారంలో వైసిపి అభ్యర్థి దవులూరి దొరబాబు

తాళ్లరేవు ఎన్నికల ప్రచారంలో టిడిపి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

కాకినాడ రూరల్‌లో నానాజీ, పిల్లి దంపతుల ప్రచారం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం, గండేపల్లి, జగ్గంపేట

పెద్దాపురం మండలంలోని ఆనూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో కొండపల్లి పీడర్ ఆర్‌డిఎస్ఎస్ పనులు కారణంగా ఈనెల 12వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎవిఎస్ డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనివల్ల 33/11 కెవి ఆనూరు సబ్ స్టేషన్‌కు వచ్చే 33 కెవి బిక్కవోలు పీడర్ ఎల్‌సి కారణంగా ఆనూరు సబ్ స్టేషన్ పరిధిలోని ఆనూరు, కొండపల్లి, వాలు తిమ్మాపురం గ్రామాలల్లో నిర్ధేశించిన సమయంలో విద్యుత్ సరరాకు అంతరాయం కల్గుతుందని అన్నారు. అలాగే గండేపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని విద్యుత్ శాఖ అధికారి కె.రత్నాలరావు తెలిపారు. 33 కెవి ఉప్పలపాడు ఫీడర్ పరిధిలో ఉప్పలపాడు, ఎన్‌టి రాజాపురం, బొరంపాలెం సబ్ స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలు, వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగుతుందని, కావున వినియో గదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. జగ్గంపేట మండలంలో వార్షిక మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10.30 గంటల వరకూ జగ్గంపేట, కాట్రావులపల్లి, సీతానగరం, నరేంద్రపట్నం, గుర్రప్పాలెం, గొల్లలగుంట, బావవరం పరిధిలో విద్యుత్ సర ఫరాకు అంతరాయం కల్గుతుందని ఇఇ రత్నాలరావు తెలిపారు.

మంచినీటి సౌకర్యం పట్ల హర్షం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సౌకర్యార్థం అయిరెడ్డి వెంకట్రావు మంచినీటి సౌకర్యం కల్పించడం పట్ల వాకర్స సంఘ అధ్యక్షులు ఆడబాల రత్న ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్షకు, పార్కు సందర్శకులకు మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజురోజుకీ ఎండల తీవ్రత పెరగడంతో ఉదయం, సాయంత్రం వేళ వాకింగ్‌కు వచ్చే వాకర్స్ సౌకర్యార్థం సంఘ సభ్యుడైన అయిరెడ్డి వెంకటరావు చల్లటి మంచినీరు సమకూర్చడం అభినందనీయమన్నారు.

తీరంలో సేద తీరుతున్న పర్యాటకులు

తీరానికి పర్యాటకుల తాకిడి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

ఉప్పాడ సాగర తీరం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. గురువారం రంజాన్ పండగ వేల సెలవు దినం కావడంతో లైట్‌హౌస్ నుంచి ఉప్పాడ వరకు తీరంలో సేద తీరేందుకు పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చారు. ఒకపక్క ఎండల అధికంగా ఉండడంతో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు కూడా పర్యాటకులు వస్తున్నారు సాయంత్రమైతే బీచ్ రోడ్డు కార్లు, ద్విచక్ర వాహనాలతో కిక్కిరిసిపోతున్నాయి. బీచ్ రోడ్డుకు ఒకపక్క రాళ్లు వేయడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. సాగర సోయగాలను చూసేందుకు వచ్చే పర్యాటకులకు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానించారు. చిరు చీకటి పడితే ఆగతాయిల బెడద ఎక్కువగా ఉంటుందని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

'పైలా'కి ఘన నివాళి

ప్రజాశక్తి - జగ్గంపేట

జగంపేట శివారు భగత్ సింగ్ నగర్‌లో పైలా వాసుదేవరావు 14 వ వర్ధంతి సభ గురువారం జరిగింది. ఈ సభలో ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఏసు పాల్గొని మాట్లాడారు. పివైఎల్ జిల్లా అధ్యక్షులు జి.బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఏసు మాట్లాడుతూ శ్రీకాకుళం విప్లవ ఉద్యమంలో పైలా వాసుదేవరావు చేసిన త్యాగానికీ, ఆదర్శానికి, నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం అని, మచ్చలేని మహా నాయకుడని కొనియాడారు.

నమశ్శివాయం, ఎంఎల్ఎ అశోక్‌ను సత్కరిస్తున్న అభిమానులు

నమశ్శివాయం విజయమే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - యానాం

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి నమశ్శివాయం విజయమే లక్ష్యం కావాలని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక గాజులగార్డెన్స్లో ఏర్పాటుచేసిన నమశ్శివాయం ప్రచారసభలో ఆయన మాట్లాడారు. పుదుచ్చేరిలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాల్సిన ఆవశ్యకత ఉందని, అందుకే తాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలిచినప్పటికి యానాం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం కూటమితో గత రెండున్నర ఏళ్లుగా సఖ్యతగా ఉంటూ, పనులు పూర్తి చేస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఆ దిశలో ఒక్కోసారి రాజకీయపార్టీలకతీతంగా తాను ముందుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నమశ్శివాయం ఎంపిగా గెలిచి కేంద్ర మంత్రిహోదాతో మరిన్ని నిధులు సాధన అవకాశం ఉంటుందన్నారు. ఆవిధంగా గృహనిర్మాణ, రుణాలు, ఇంటి స్థలాలు, పర్యాటకాభివృద్ధి, మౌళిక సౌకర్యాల కల్పనకు కేంద్రంతో నిధులు సాధించుకోవచ్చునన్నారు. ఎంపీ అభ్యర్థి నమశ్శివాయ మాట్లాడుతూ ఎంఎల్ఎ శ్రీనివాస్ అశోక్ ఎల్లప్పుడూ యానాం నియోజకవర్గం అభివృద్ధికోసమే తనను కలుస్తున్నారని అన్నారు. తాను ఎంపిగా గెలిస్తే తప్పనిసరిగా ఆయనకు పూర్తిగా సహకరిస్తానన్నారు.త్వర లోనే మూతపడిన రీజెన్సీ సిరామిక్స్ పరిశ్రమను పునప్రారంభించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పరిశ్రమ చైర్మన్ డాక్టర్ జివిఎన్.నాయుడు అన్నారు. ఇందుకోసం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఎన్‌డిఎ కూటమి ఎంపీ అభ్యర్థి నమశ్శివాయం ప్రభుత్వపరంగా సహకారాన్ని అందిస్తు న్నారని అన్నారు. ఈ సందర్భంగా యానాం పారిశ్రామి కాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కూడిన అధ్యయన నివేదికను ఆయన వారికి అందించారు.

ర్యాలీలో సిఎం రంగస్వామి, మల్లాడి కృష్ణారావు

మల్లాడి ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

ఎన్‌డిఎ అభ్యర్థి నమశ్శివాయంకు మద్దతుగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో గురువారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి, బిజెపి, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ నమశ్శివాయం, ప్రజా పనుల శాఖ మంత్రి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అభిమానులు భారీ క్రేన్ సహాయంతో అతిథులను గజమాలతో సత్కరించారు.

ప్రార్థనల్లో ముస్లీములు

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చారిత్రక జామియామసీదు, మసీదేకూబాలో యువకులు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి పరస్పరం రంజాన్ శుభాకాంక్షలను తెలుపుకుంటూ ఆలింగనాలు చేసుకుంటూ ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. పరస్పరం స్వీట్లు పంచుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రేమ, సోదరభావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదిన అర్థమని ఇమామ్‌లు ఎండి యర్ధాని, ఎమ్ఎ రఫీ అన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో రంజాన్ పండుగను ముస్లీములు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా మసీదుల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఇమామ్‌ల నుంచి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ముస్లీములకు రంజాన్ వుభాకాంక్షలు తెలిపారు. సామర్లకోట ముస్లీములు తమ పవిత్ర రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో గురువారం జరుపుకున్నారు. స్థానిక ముస్లీముల కుటుంబాలకు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, వైసిపి నియోజకవర్గ అభ్యర్థి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు పాల్గొని 'ఈద్ ముభారాక్' శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో జామియాతుల్ ఖురేషి మస్జిద్ అధ్యక్షులు మహమ్మద్ ఇనాముల్లా ఆధ్వర్యంలో ఇమామ్ మహమ్మద్ ఫెయిజే ఆలం ప్రజలతో రంజాన్ ప్రార్థనలు జరిపించి రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. అలాగే పట్టణ పరిధిలోని కోటపేట, పెన్షన్ లైన్ మసీదులోనూ రంజాన్ పండుగ ప్రార్థనలు ముస్లీమ్ కుటుంబాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ ప్రార్థనల్లో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, వల్లూరి దొర, తాతపూడి కష్ణబాబు, కాపవరపు కుమార్, దవులూరి సుబ్బారావు, ఊబా జాన్ మోసెస్, పాలిక కుసుమ చంటిబాబు, పిట్టా సత్యనారాయణ, పాగా సురేష్, నేతల హరిబాబు, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** రంజాన్ పర్వదినం పురస్కరించుకుని ముస్లీములు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన ముస్లీములు పాల్గొన్నారు. **కోటనందూరు** తుని పట్టణంలో పలు ప్రాంతాల్లో జరిగిన రంజాన్ వేడుకల్లో మంత్రి దాడిశెట్టి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి రాజాకు ముస్లిం మత

పెద్దాపురంలో రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీములు

పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోతుల లక్ష్మణ్, షేక్ క్వాజా, ముస్లీములు పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** స్థానిక ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పేద కుటుంబాలకు చెందిన మహిళలకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ శిష్షి, అడబాల రత్న ప్రసాద్, రేలంగి బాపిరాజు, రాజా, రాఘవరావు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలంలోని సుంకరపాలెం పంచాయతీ ఉస్మాన్ జమాతే అహ్లే హదీస్ మసీదులో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో టిడిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీదు గురువు షేక్ అబ్దుల్లా ఆధ్వర్యంలో ఆయనను ఆశీర్వచనం అందజేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ తారిఫ్, తవాబ్, జహీర్, షేక్ నాన, హలీల్, షరీఫ్, టిడిపి నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు, చీకట్ల నాగేశ్వరరావు, తాతపూడి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని కట్టమూరు పుంతలోని ఈద్గా మెట్టపై ఈదుల్ ఫితర్(రంజాన్)సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణ పరిధిలో ముస్లింలు అధిక సంఖ్యలో ఈ ప్రార్థనల్లో పాల్గొన్నారు. సాహి జామియా మసీద్ (పెద్ద మసీదు)ఇమామ్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఆధ్వర్యంలో నమాజ్ ఆచరించారు. **పిఠాపురం** జబర్దస్త్ ఫ్రేమ్, నటుడు హైపర్ ఆది రంజాన్ సందర్భంగా పట్టణంలో స్థానిక వస్తాద్ వీధిలో ఖాజా బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థ నలో పాల్గొన్నారు. జనసేన అభ్యర్థుల విజయాన్నీ కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆయన గత రెండు రోజులుగా పిఠాపురం నియోజకవర్గంలో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా దర్గాకు వచ్చి ముస్లీములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చల్లా లక్ష్మి, ఎస్ఎం అలీ, ఎండి అహ్మద్, ఎస్‌కె రహీమ్, ఎండీ సమ్స ఉద్దీన్ పాల్గొన్నారు.

తునిలో ముస్లీములతో మంత్రి దాడిశెట్టి రాజా

పిఠాపురంలో జరిగిన ప్రార్థనలో హైపర్ ఆది

ఏలేశ్వరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లీములు

యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

యువత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పి. మల్లవరం పంచాయతీ రాంజీ నగర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని అమలాపురం ఎంపి చింతా అనురాధ, కాకినాడ లైఫ్ లైన్ ఆసుపత్రి అధినేత కోరుకొండ భానుమతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యొక్క ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. దేశ ప్రజల కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలను వివరించారు. ఆర్థిక సమానత్వం ఉంటేనే రాజకీయ సమానత్వం సాధించ గలమని, అది విద్య ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రతి తల్లి, తండ్రి తన చిన్నారులను ఉన్నత చదువులు చదివించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఇవ్వ వలసింది సెల్ ఫోన్లు కాదని, ప్రతి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పుస్తకాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుత పాలన విధానంలో భారత

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఎంపీ అనురాధ

రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం జరుగుతుందని, ప్రజలంతా జాగరూకతతో ఉండాలని అన్నారు. బహుజనులంతా సంఘటితం కావలసిన అవసరం ఉందని తెలిపారు. తొలుతగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాంజీ నగర్ గ్రామ పెద్దలు యడ్ల కుటుంబరావు, ఎంపిపి రాయుడు సునీత, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ, దున్న జనార్ధన రావు, బి. బుల్లిరాజు, రాయుడు గంగాధర్, ధూళిపూడి బాబి, పంపన రామకృష్ణ, పాల్గొన్నారు.

వాలంటీర్ల చేతిలో బాబుకు పరాభవమే

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రాబోయే ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబుకు వాలంటీర్ల చేతిలో పరాభవం తప్పదని పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి అన్నారు. స్థానికంగా గురువారం ఏరాఏపటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశానికే ఆదర్శంగా వాలంటీర్ల వ్యవస్థను సిఎం జగన్ తీసుకొచ్చారని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వారిపై గతంలో టిడిపి అధినేత చంద్రబాబు వాలంటీర్లు ఎందుకని ప్రశ్నించారని అన్నారు. ఆ వ్యవస్థపై నాడు విషం కక్కిన చంద్రబాబు నేడు వాలంటీర్ల వ్యవస్థపై మొసలి కన్నీరు కార్చుతున్నారని అన్నారు. ఎన్నికలకు వాలంటీర్లను దూరం పెట్టడంతో వారు రాజీనామాలు చేస్తున్నారని, దీంతో ఆ వ్యవస్థను మెచ్చుకుంటూ వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో వాలంటీర్లు బాబుకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

ఘనంగా ఆఫ్రికన్ న్యూ ఇయర్ వేడుకలు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థునులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెం ఆదిత్య ఫార్మసీ కళాశాలలో గురువారం ఆఫ్రికన్ న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కళాశాలకు చెందిన జాతీయ, అంతర్జాతీయ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వారి సాంప్రదాయ ఆహారాలను ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన విద్యార్థులు ఉగాది పచ్చడిని తయారు చేసి హాజరైన అందరికీ పంచారు. బెంగాలీ ముక్కన్ మిల్క్ మిఠాయిలు, తమిళనాడు భోలీ, ఆంధ్రప్రదేశ్ సీసా ఆనపకాయ కేసరి, మరియు జింబాబ్వే ప్రత్యేక సోయా రైస్, క్రే ఫిష్ కర్రీ తదితర పదార్థాలను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది స్వరూప, సుజియా, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణా శిబిరం

మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ సారథ్యంలో ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ అనే అంశంపై జరిగిన శిక్షణా శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ మాట్లాడారు. రేవంత్ గ్లోబల్ టెక్నాలజీస్ ప్రతినిధి పి.రమాకాంత్ నిర్వహించారు. డీన్ అకాడమిక్స్ డాక్టర్ పుల్లెల రవికుమార్, డీన్ ఐక్యూ ఎసి డాక్టర్ జి.రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైకెఎస్. సుబ్బారావు, నల్ల భానుతేజ, ఇతరులు పాల్గొన్నారు.

జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి-యంత్రాంగం

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. పలువురు మాట్లాడుతూ పూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పూలే జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహి ంచారు **అమలాపురం** అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం జ్యోతిరావ్ పూలే 198వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో స్థానిక కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకు ని పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యతో అభ్యుదయ పదం వైపు మహిళలను నడిపించి జ్యోతిరావ్ పూలే నవ సమాజ నిర్మాతగా పేరొందారన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వై.సాంబమూర్తి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ద్రాక్షారామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం మైనార్టీ బిసి సంఘం నాయకులు యాట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ద్రాక్షారామ మసీద్ సెంటర్ లో ఉన్న జ్యోతిరావ్ పూలే దంపతులు విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కలిదిండి వెంకట సుబ్బారావు, కొసన కామేశ్వరరావు, మేడిశెట్టి శ్రీనివాస్, యాట్ల రోజా రాణి, కాటే సంజీవి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో పూలే జయంతిని ఆర్‌డిఒ ఎస్. సుధా సాగర్ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామచంద్రపురం తహశీల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, కాజులూరు తహశీల్దార్ శాంతి లక్ష్మి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **మండపేట.** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని జాతీయ బిసి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బిసి సంఘం టౌన్ అధ్యక్షుడు మల్లువలస గణపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్, క్రమశిక్షణ చైర్మన్ కోన సత్యనారాయణలు, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావులు పాల్గొన్నారు. వాణి మహల్ జంక్షన్ వద్ద ఉన్న పూలే విగ్రహానికి, పెద్ద కాలవ వంతెన వద్ద ఉన్న పూలే విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు కార్యక్రమంలో బిసి నాయకులు వీరమల్లు శ్రీనువాస్, పెంకే గంగాధర్, పంపన శ్రీనివాస్, రాధాకష్ణ ప్రసాద్, తీగిరెడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** జొన్నాడలో సర్పంచ్ కట్టా శ్రీనివాసు, వివిధ పార్టీల నేతలు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, తాడి శ్రీనివాసరెడ్డి, నాంద్ర నాగమోహన్రెడ్డి ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ముందుగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో గొడవర్తి దుర్గాప్రసాద, తమ్మలంపూడి కష్ణారెడ్డి, గెద్దాడ తాతారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురంరూరల్** కపిలేశ్వరపురం బస్టాండ్ సెంటర్ సమీపంలో జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. విగ్రహదాత జిత్తుక మల్లికార్జునుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, ఉప సర్పంచ్ బి. రాంబాబు, ఎ తదితరులు పాల్గొని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. **ఉప్పలగుప్తం** పూలే జయంతి ని గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రు లో శెట్టిబలిజ సంఘం మండల అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు గుత్తుల నాగేశ్వరరావు, శెట్టిబలిజ నాయకులు చప్పిడి వెంకట నాగేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలోయల్లమిల్లి శ్రీనివాసరావు, మట్టపర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** మహిళా సాధికారిత కోసం జీవితాంతం పాటు పడిన మహోన్నతుడు మహాత్మ జ్యోతిరావ్ పూలే అని సిపిఎం సీనియర్ నాయకుడు సఖిలే సూర్యనారాయణ అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సిఐటియు కార్యాలయం నందు కుల వివక్ష పోరాట సమితి మరియు సిఐటియు ఆధ్వర్యంలో జి.దుర్గా ప్రసాద్ అధ్యక్షతన జ్యోతిరావ్ పూలే జయంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి సీనియర్ నాయకులు సూర్యనారాయణ, పాము బాలయలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దొమ్మేటి వీర రాఘవులు నిమ్మకాయల వెంకటేష్ సత్యనారా యణ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ కన్వెన్షన్ హాలు నందు ఏపీ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం (ఎస్ -16) అధ్యక్షుడు మట్టా శ్రీనివాస్ ఆధ్వర్యం లోనూ, పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్, మాతా రామాబాయ్ సంఘాల ఆధ్వర్యం లోనూ పూలే జయంతి నిర్వహించారు. **మామిడికుదురు** స్థానిక పి.గన్నవరం సెంటర్లో ఉన్న పూలే విగ్రహానికి జిల్లా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు విత్తనాల ప్రభాకర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిసి నాయకులు పాల్గొన్నారు.

పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్,అధికారులు

జొన్నాడలో పూలే జయంతి వేడుకలు

ముమ్మిడివరంలో సిఐటియు కార్యాలయంలో పూలే జయంతి

రక్తదానం ప్రాణదానంతో సమానం

మండపేట ఏడిద గ్రామంలో లూథరన్ చర్చ్ ఆవరణలో మహనీయుల జయంతోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఏడిద గ్రామ సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, విద్యుత్ శాఖ జనరల్ మేనేజర్ తిలక్ కుమార్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ యడ్ల వెంకట్రావులు వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం చేయడమే అన్నారు. తొలుత మహాత్మారావు జ్యోతిరావు పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కంటి వైద్య శిబిరాన్ని లూథరన్ చర్చి పాస్టర్ ఆర్ విజయ్ కుమార్ ప్రారంభించారు. 55 మంది యువకులు రక్తదానం చేశారు. కంటి వైద్య శిఖరంలో సుమారు 45 మంది వివిధ రకాలైన పరీక్షలు చేయించు కున్నారు. జై ప్రాథమిక కంటి ఆసుపత్రి వారు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో, సహాయ హెల్పింగ్ ఫౌండేషన్ వారి సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహిం చామని ఫౌండేషన్ అధ్యక్షులు యడ్ల సత్య తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు జగజ్జీవన్ రావు, జై భీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మండపేటలో ఏర్పాటు చేసిన రక్త శిబిరం

వరి చేను కోస్తున్న వరి కోత యంత్రాలు

వరి కోతలు ప్రారంభం

ప్రజాశక్తి -రామచంద్రపురం

దాళ్వా వరి కోతలు రామచంద్ర పురం డివిజన్ పరిధిలో ప్రారంభం అయ్యాయి. కొత్త అమావాస్య అనంతరం రైతులు ఆధునిక వరి కోత యంత్రాలు కోతలు ప్రారంభించారు. మండుతున్న ఎండలు, కూలీ రేట్లు అధికంగా ఉండటంతో పాటు కూలీలు అంతగా లేకపోవడంతో హార్వెస్టర్లతో కోతలు ప్రారంభించారు. మరో వైపు సాంప్రదాయ కోతలతో మళ్లీ మోపులు కట్టడం, కుప్పలు వేయడం , తరువాత ట్రాక్టర్‌లతో నూర్చడం వంటి పనులకు అధిక సమయంతో పాటు ఎక్కువ ఖర్చు అవుతోంది అదే హార్వెస్టర్‌తో అయితే కోసిన వెంటనే ధాన్యం చేతికి వస్తుంది. కొన్ని రోజులు తేమ కోసం ఆరబెడితే సరిపోతుంది. హార్వెస్టర్లతో సమయం, డబ్బు ఆదా అవుతుంది. దీనితో రైతులంతా ఆధునిక యంత్రాలతో కోతలు కాస్తున్నారు. వీటికి డిమాండ్ ఏర్పడటంతో ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక నుంచి హార్వెస్టర్లతో గోదావరి జిల్లాలకు పెద్దయెత్తున దిగుమతి అయ్యాయి.

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం దాత విరాళం అందజేశారు. రావులపాలెం చెందిన వెలగల కాశీ విశ్వేశ్వర రెడ్డి,వెంకట లక్ష్మి దంపతులు రూ.1,11116 విరాళాన్ని అన్నదాన భవన నిర్మాణానికి ఆలయ డిసి భూపతి రజు కిషోర్ కుమార్.కు అందజేశారు వీరికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలతో పాటు స్వామివారి చిత్రపటం అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈనెల 18వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరిగే స్వామివారి కల్యాణోత్సవాలపై శుక్రవారం సాయంత్రం కొత్తపేట రెవెన్యూ అధికారి అధ్యక్షతన కళ్యాణోత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష జరుగుతుందని ఆలయ డిసి భూపతి రాజు కిషోర్ కుమార్ తెలిపారు.

వల్లూరులో మృతుల కుటంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మృతుల కుటుంబాలకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురంరూరల్

కపిలేశ్వరపురం మండల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబ సభ్యులను గురువారం ఎంఎల్‌ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. మండలంలోని వల్లూరు గ్రామంలో పాలచర్ల దొరబాబు, కుటుంబ సభ్యులను, నల్లూరు గ్రామంలో వీరబోయిన సూర్యరావు, కాలా సత్యవతి, కాదా సూరయ్య , కుటుంబ సభ్యులను ఎంఎల్‌ఎ వేగుళ్ళ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎంఎల్‌ఎ వెంట కుక్కల రామారావు, గుండు తాతరాజు, పిట్టా రాజుబాబు, ముత్యాల వెంకట్రావు, నరాల వీర్రాఘవులు, మేడిశెట్టి శ్రీనివాస్, పంపన సత్తిబాబు, నురుకుర్తుల కొండయ్య, గుత్తుల అమ్మిరాజు తదితరులు ఉన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మసీదుల్లో ముస్లిమ్‌లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు ముస్లిమ్‌లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల ఇఫ్తార్ విందులు ఏర్పాటుచేశారు.

అమలాపురం రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక మొల్ల ముస్తఫా మసీదు నందు మౌలానా మొహమ్మద్ రజా చే రంజాన్ ప్రాముఖ్యతను వివరించారు. ఒకరినొకరు ముస్లిం సోదరులు రంజాన్ శుభాకాంక్షలు ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ ప్రార్థన నందు మొల్ల ముస్తఫా మసీదు లో సుమారు 1200 మంది హాజరై ప్రార్థనలో పాల్గొని రంజాన్ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మల్లా ముస్తఫా మసీదు పెద్దలు ఎండి అమీర్, ఎండి అజాం, ఎండి బషీర్ మసీదు కమిటీ ప్రతినిధులు ఎండి వలి, ఎంజీఎం మొహిద్దీన్, జిఎం ఖాన్, సయ్యద్ లాల్, సయ్యద్ హమీద్, ఖాదర్ వలీ, ఎండి షరీఫ్, ఎండి నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిమ్‌లకు టిడిపి, జనసేన, బిజెపి ఎంపీ ఉమ్మడి అభ్యర్థి హరీష్ బాలయోగి గురువారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల సంక్షేమానికి కృషి చేసే తనను అమలాపురం ఎంపీగా, టిడిపి, జనసేన, బిజెపి ఎంఎల్‌ఎ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. **కపిలేశ్వరపురంరూరల్** మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్ వేడుకలు గురువారం ముస్లిమ్‌లు ఘనంగా నిర్వహించారు. ఈద్ ప్రార్ధనలు అనంతరం ఒకరినొకరు అలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా స్వీట్స్ స్వీకరించి పూర్వీకుల మసీదులను సందర్శించి దువాలు చేశారు. **మండపేట** సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేటలో గురువారం రంజాన్ పండుగ వైభవంగా జరిగింది. ముస్లిమ్‌లంతా ప్రార్థనలు జరిపారు. చిన్నారుల దగ్గర నుంచి పెద్దల వరకు ప్రతీ ముస్లిం కూడా వారి ఆచార సాంప్రదాయ దుస్తులు ధరించి, అత్తర్లు పూసుకుని, నెత్తిన టోపీ ధరించి మసీదులకు హాజరయ్యారు. పట్టణం లోని కలువపువ్వు సెంటర్ జామియా మసీదులో ముస్లింలు అందరూ ప్రార్థనలు నిర్వహించారు. ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు షాదీ ఖానాలో ప్రార్థనలో ఉన్న ముస్లింలను, జామియా మసీదులో ముస్లిం సోదరులను కలుసుకున్నారు. ఈద్ ముబారక్ అంటూ ముస్లిమ్ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీ వరప్రకాష్, టిడిపి నాయకులు మల్లిపూడి గణేశ్వరావు, కాశిన కాశీ విశ్వనాథం, గుండు తాతరాజు తదితరులుపాల్గొన్నారు. **మామిడికుదురు** నగరం ముస్లిమ్ వీధిలో రంజాన్ సందర్భంగా 'సాహిల్ ఈ ఫరత్' కమ్యూనిటీ హాల్ నందు గురువారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణతో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈద్ ముబారక్ అంటూ ముస్లిం సోదరులకు ఉమ్మడి అభ్యర్థి గిడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ విఫ్తార్ విందులో జాలెంసుబ్బారావు, హాజీ ముఖరం హుస్సేన్, ఫర్హాద్ అలీబేగ్, మీర్ కరం అలీ, మీర్ హాజీ అబ్రార్ హుస్సేన్, ఎంకె.అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో రంజాన్ వేడుకలు

శేఖర్ కార్టూన్‌కు బహుమతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విశాఖకు చెందిన నార్త్ కోస్టల్ ఆంధ్రా కార్టూనిస్టు ఫోరమ్ సంస్థ నిర్వహించిన కార్టూన్ల పోటీల్లో నగరానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ శేఖర్ కార్టూన్‌కి ప్రత్యేక జ్యూరీ బహుమతి లభించింది. విజేతకు నగదు బహుమతిని అందించనున్నారు. ఈ నెల 14న విజయవాడలోని బుక్ ఫెస్టివల్ సొసైటీ సాహిత్య వేదికపై జరిగే కార్యక్రమంలో ఆయనకు ఈ బహుమతి అందించనున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వార్షిక మరమ్మతుల నిమిత్తం మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ బి.వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలంగి, మోర్త, దమ్మెన్ను, వేలివెన్ను, కాల్దరి గ్రామాలలోని 11 కెవి పాలంగి - పాలంగి ఫీడర్, మోర్త - వేలివెన్ను ఫీడర్, వేలివెన్ను - వేలివెన్ను, ఫీడర్ల పరిధిలో ట్రీకటింగ్, విద్యుత్ లైన్ల మర్మమతుల పనులు చేపడతామన్నారు. ఈ కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

సకుటుంబ సమేతంగా ప్రచారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు నానా పాట్లు పడుతున్నారు. నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థుల తరపున ప్రచారానికి ఆయా పార్టీల అభ్యర్థుల వారసులు రంగంలోకి దిగారు. దీనిలో భాగంగా ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు భార్య సుమలత, కుమారుడు వరుణ్‌సాయి కొన్ని రోజులుగా ఎంఎల్‌ఎతో పాటూ ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ఇక జనసేన పార్టీ అభ్యర్థి కందుల దుర్గేష్ స్థానికేతరుడు కావడంతో మిగిలిన అభ్యర్థులకంటే ప్రచారాన్ని కొద్దిగా ఎక్కువగానే చేయాల్సి ఆవశ్యకత ఏర్పడింది. దాని కారణంగా దుర్గేష్ తరపున ప్రచారం కోసం కుటుంబ సభ్యులు నియోజకవర్గానికి చేరుకున్నారు. దుర్గేష్ సోదరీమణులు అంజాల మీనాకుమారి, పల్లా అన్నపూర్ణమ్మ, కుమారుడు డాక్టర్ కృష్ణతేజ, కుమార్తె ఈలి రంగప్రియ, మేనకోడలు బండారు పద్మ గ్రామగ్రామాన ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థులు వైసిపి నుంచి గూడూరి శ్రీనివాస్, బిజెపి నుంచి దగ్గుబాటి పురందేశ్వరి ఇంకా పూర్తిస్థాయిలో ప్రచారాన్ని నిర్వహించలేదు. గూడూరి శ్రీనివాస్ భార్య రాధిక అడపాదడపా ప్రచారంలో మెరుస్తున్నారు. ఒకవేళ వారసులు రంగంలోకి దిగాల్సి వస్తే పురంధేశ్వరికి అనేక మంది సెలబ్రిటీలు ఉన్నారు. మరి ఆమెకు వారి మద్దతు ఎంతవరకు ఉంటుందో వేచి చూడాలి.

తనిఖీల్లో రాగి వస్తువులు, చీరలు స్వాధీనం

ప్రజాశక్తి - కడియం

కడియం మండలం పొట్టిలంక చెక్ పోస్ట్ వద్ద గురువారం తనిఖీల్లో భాగంగా బిల్లులు లేకుండా తీసుకొని వెళ్తున్న రూ.71వేల విలువచేసే రాగి వస్తువులు, అలాగే బిల్లులు లేకుండా తీసుకెళ్తున్న రూ.1.19లక్షల విలువచేసే 140 చీరలను స్వాధీనం చేసుకున్నట్లు కడియం సీఐ బి.తులసీధర్ తెలిపారు.స్వాధీనం చేసుకున్న సొత్తును ఎఫ్ఎస్‌టి టీమ్‌కు అప్పగించి నట్లు సీఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పెరవలి

మండలం కానూరులో 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల కానూరు హెడ్ క్వార్టర్ ఫీడర్ మరమ్మతులు, ట్రీ కట్టింగ్‌లో భాగంగా కానూరు, నడుపల్లి, నడుపల్లికోట, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు పరిసర గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 11:30 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేయనునానమని ఇఇ బి.వీరభద్రరావు, ఎఇ దేవిడ్‌నిశ్చల్ తెలిపారు. వ్యవసాయ విద్యుత్‌కు ఉదయం 4 గంటల నుంచి 7 గంటల వరకూ, మధ్యాహ్నం 11:30 నుండి సాయంత్రము 5:30 వరకు మార్పామన్నారు. పెరవలి 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఖండవల్లి, నల్లాకులవారిపాలెం, అన్నవరప్పాడు, పిట్టల వేమవరం గ్రామాలకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. దీనికి సహకరించాలని వినియోగదారులను కోరారు.

మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం

సిపిఎం రాష్ట్ర నాయకులు ఎవి.నాగేశ్వరరావు

ప్రజాశక్తి - కాకినాడ

దేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే మతోన్మాద బిజెపిని అధికారంలోకి రాకుండా చేయడమే సిపిఎం లక్ష్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎవి.నాగేశ్వరరావు అన్నారు. కాకినాడ సుందరయ్య భవన్‌లో సిపిఎం కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశం గురువారం జరిగింది. ఇటీవల మతి చెందిన పలువురి నాయకులకు సంతాపం తెలియజేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బిజెపిని అధికారంలోకి రాకుండా చూడటం, పార్లమెంట్లో మార్క్సిస్టుల బలాన్ని పెంచుకోవడం లక్ష్యంగా పార్టీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఒకపక్క బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన కూటమిని ఓడించడంతోపాటు, నిరంతరం బిజెపికి అంట కాగుతున్న నిరంకుశ వైసిపిని గద్దె దింపటమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ విధానాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తక్షణమే పార్టీ యూనిట్లను సమావేశపరిచి ఈ లక్ష్యాలను గ్రామస్థాయిలో తీసుకెళ్లడానికి కృషి చేయాలని సూచించారు. రాజ్యాంగ రక్షణ, రాష్ట్రాల హక్కులు, ప్రజాస్వామిక హక్కుల రక్షణకు ప్రజలంతా బిజెపిని ఓడించాలని సిపిఎం పిలిపిస్తుందన్నారు. ప్రజలపై భారాలు మోపి, అనేక రకాల పన్నులు వేసిన వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ రాష్ట్రంలో నిరంకుశత్వాన్ని పెంచిందని విమర్శించారు. ఉమ్మడి జిల్లాలోని రంపచోడవరం నియోజకవర్గంలో సిపిఎం గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కోట్ల కుమారిస్తున్న పాలక పార్టీలు, ప్రత్యామ్నాయ విధానాలతో, ప్రజా విరాళాలతో సిపిఎం ముందుకు వెళ్తుందని జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. ఎలక్ట్రోరల్ బాండ్ల అవినీతి రొంపులోకి దిగకుండా ఎదిరించి, కోర్టులో పోరాడిన పార్టీ సిపిఎం అని తెలిపారు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయం, కులగణన చేపడతామన్నారు. దామాషా ప్రకారం నిధులు, రిజర్వేషన్లు అమలు చేస్తామని సిపిఎం ప్రకటించిందని తెలిపారు. సిపిఎం కేంద్ర కమిటీ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్తామని వారు తెలిపారు ఈ సమావేశంలో కెఎస్.శ్రీనివాస్, దువ్వా శేష బాబ్జీ, కరణం ప్రసాద్, జి.బేబిరాణి, పలివెల వీరబాబు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, టి.ఈశ్వరావు, కుంచె చిన్న, ఎస్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను బంధించిన జనసేన నాయకులు

పంతం నానాజీపై క్రిమినల్ కేసు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

పుట్టినరోజు వేడుకలు జరుపుకొంటున్న వాలంటీర్లపై అమానుషంగా ప్రవర్తిస్తూ, నిర్బంధించి భయభ్రాంతులకు గురిచేసిన జనసేన అభ్యర్థి పంతం నానాజీపై క్రిమినల్ కేసు నమోదు చేశామని సర్పవరం సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ రూరల్ రమణయ్యపేటలో వినాయక రియల్ ఎస్టేట్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో వాలంటీర్ల సమావేశం నిర్వహిస్తున్నారనే సమాచారంతో జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ, ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అక్కడికి చేరుకొన్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు ఎన్నికల

అధికారులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఎంసిసి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ ఒక వార్డు వాలంటీర్ పుట్టినరోజు వేడుకలు చేసుకుంటున్నారు. స్వీట్స్, కూల్ డ్రింక్స్ మాత్రమే వారి వద్ద ఉన్నాయి. అయితే జనసేన నేతలు మాత్రం వారు డబ్బులు పంచుతున్నారంటూ , అదే కంపెనీలో రెండు గంటపాటు నిర్బంధించారు. తలుపులు తీయాలని ఎంత వేడుకున్నా వినలేదు. లోపల గర్భిణి ఉందని చెప్పినా పట్టించుకోలేదని ఇద్దరు వాలంటీర్లు సొమ్మసిల్లి పడిపోవడంతో వివరకు వారు తలుపు తీశారు. వాలంటీర్లపై అంత అనుమానం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు. వాలంటీర్లంతా ఒకచోట చేరితే ఎన్నికల కోసమేనా అని నిలదీశారు. గర్భిణి ఉందని చెప్పినా తలుపులు మూసి బంధించే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. జనసేన నేతల అమానుష ప్రవర్తనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కూటమి నేతలపై విమర్శలు వెల్లువెత్తాయి.

అంబేద్కర్ అందరివాడు

ప్రజాశక్తి - పిఠాపురం

అంబేద్కర్ కొందరి వాడు కాదని అందరి వాడు అని పలువురు వక్తలు అన్నారు. గురువారం మల్లాం గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌పై రూపొందించిన 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన జరిగింది. సర్పంచ్ దాట్ల సూరిబాబు అంబేద్కర్ విగ్రహానికి, దళిత నాయకులు అయితాబత్తుల రామేశ్వరావు జ్యోతి రావు పూలే చిత్ర పటానికి, గుబ్బల రాజు, స్నేహ హాస్పిటల్ అధినేత జవహర్, కెఎస్ శ్రీనివాస్, కెఎంఎంఆర్.ప్రసాద్, అంబేద్కర్ యువజన, కూలీ సంఘం నాయకులు, ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కూరకుల సింహాచలం అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడని ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన అందరివాడు అని, అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి యువత తప్పకుండా తెలుసుకోవాలన్నారు. ఆయన గొప్ప అధ్యయన శీలి అని, అన్ని రంగాల్లో పట్టు ఉందన్నారు. నేడు ప్రభుత్వాలు రాజ్యాంగ హక్కులను హరిస్తున్నాయన్నారు. రాజ్యాంగం ప్రమాదంలో ఉందని ఆయనను ఆదర్శంగా తీసుకుని వాటిని కాపాడుకోవడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా, దళిత సంఘాల నాయకులు సూర్యనారాయణ, సతీష్, కె.కృష్ణారావు, కె.లచ్చుబాబు, జి.సన్యాసిరావు, డి.సత్తిబాబు, కె.లోవబాబు, ఆర్.దుర్గారావు, పి.చిన్ని, డి.శ్రీను, బి.నాగచక్రం పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రజా,దళిత సంఘాల నాయకులు

ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి

ప్రజాశక్తి - యంత్రాంగం

మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. **రాజమహేంద్రవరం రూరల్** కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జెసి తేజ్ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే దంపతులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించడం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. నేటి యువత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ జి.నరసింహులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ఎం.భవానీప్రకాష్, బిసి సంక్షేమ అధికారి పి.రమేష్‌బాబు, సాంఘిక సంక్షేమ అధికారి ఎం.సందీప్, గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, జిల్లా విద్యా అధికారి కె.వాసుదేవరావు, డ్వామా పీడీ ఎ.ముఖలింగం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ హాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిలో ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ల

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న జెసి తేజ్‌భరత్, డిఆర్ఒ తదితరులు

సుబ్బారావు ముఖ్యఅతిథిగాను, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్, ఉపాధ్యక్షురాలు నాగదేవర స్వర్ణపాప విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. తొలుత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **కొవ్వూరు రూరల్‌లో** లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి బొంతా శ్యామ్ రవిప్రకాష్ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. **చాగల్లులో** పూలే జయంతి సందర్భంగా మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కొండపాడులో 15 కుటుంబాలకు బియ్యం అందించారు. బిసి నాయకులు కండ్రిక హరికృష్ణ, మల్లవరపు రామకృష్ణ, మట్టా సుబ్బారావు, అలజింగి శ్రీను పాల్గొన్నారు. **నిడదవోలులో** ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి ఎంఎల్ఎ జిఎస్.నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ కుమారుడు వరుణ్ సాయి, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు, పట్టణ కౌన్సిలర్స్, నాయకులు పాల్గొన్నారు. అలాగే పూలే విగ్రహానికి దళిత వర్గాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చెట్టే రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవుట్ సోర్సింగ్ స్టాఫ్ నర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గెడ్డం దయామణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కోడి సుజ్జాన్ కుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం. సురేష్ తదితరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరంలో** బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో పూలే జయంతిని నిర్వహించారు. ఎస్ఐ వి.అప్పలరాజు మాట్లాడారు. పూలేను అందరూ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం అధ్యక్షుడు పివి రాము, సభ్యులు గంగులకుర్తి సీతారామసాగర్, వేములు వెంకట సత్యనారాయణ, వెలిగట్ల ప్రభువరం, కోన జయ, మారిశెట్టి నాగేశ్వరరావు, సరిదే ఉదయ్ కుమార్, వీరమళ్ళ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.